విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

జెడ్పీ చైర్‌పర్సన్‌గా మైలా రత్నకుమారి?

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం : కృష్ణాజిల్లా జిల్లా పరిషత్ చైర్మన్‌గా అగ్నికుల క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన మైలా రత్నకుమారి నియామకం దాదాపుగా ఖరారు అయినట్లు తెలుస్తుంది. ప్రస్తుత చైర్‌పర్సన్ ఉప్పాల హారిక పెడన ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్న సందర్భంగా ఒక కుటుంబంలో రెండు పదవులు సాధ్యం కాదని వస్తున్న వార్తలకు స్పందించిన హారిక చైర్‌పర్సన్ పదవి వదులుకుంటున్నట్లు, ఆ పదవిని యాదవ, అగ్నికుల క్షత్రియ సామాజిక వర్గాలలో ఒకరికి కేటాయించే విధంగా జరిపిన సర్వేలో అత్యధిక జడ్పిటిసిలు రత్నకుమారి వైపు మొగ్గు చూపడం వల్ల కృష్ణ జిల్లా చైర్పర్సన్ పదవి ఆమెను వరిస్తుందని ఊహాగానాలు వినపడుతున్నాయి. జిల్లాలో అగ్ని కుల క్షత్రియ సామాజిక వర్గంలో ప్రతిపక్ష మాజీ మంత్రికి మచిలీపట్నం ఎమ్మెల్యే టికెట్ కన్ఫర్మ్ కావటం, మత్స్యకారులను మచ్చిక చేసుకునే కార్యక్రమంలో భాగంగా అధిష్టానం రత్నకుమారికి ప్రాముఖ్యత ఇచ్చినట్లు తెలుస్తోంది.

కారుణ్య నియామకాలు

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం: విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబ సభ్యులకు కృష్ణా జిల్లా కలెక్టర్ పి రాజాబాబు కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. బుధవారం మధ్యాహ్నం కలెక్టరేట్ చాంబర్లో 15 మందికి వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ నియామక పత్రాలు అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలు రోడ్డున పడకుండా ఉండటం కోసం ప్రభుత్వం కారుణ్య నియామకాలను అందిస్తున్నదని, ఉద్యోగం పొందిన వారు బాధ్యతగా వ్యవహరిస్తూ తమ కుటుంబాలకు ఆసరాగా ఉండాలన్నారు. అంతే కాకుండా ఉద్యోగ నిర్వహణకు అవసరమైన నైపుణ్య సామర్థ్యాలను పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి పెద్ది రోజా, కలెక్టరేట్ ఏవో రాధిక, పాల్గొన్నారు.

సమస్య పరిష్కారమయ్యేనా?

విశాలాంధ్ర-కూచిపూడి : అంగన్వాడీ సిబ్బంది తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు నిరవధిక సమ్మె, రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నాప్రభుత్వం అవలంభిస్తున్న సాచివేత ధోరణిపై సిబ్బంది తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమసమస్యలన్నిటిని పరిష్కారంచేశామంటూ పది రోజుల్లో విధులకు హాజరు కావాలని ఇటీవల ప్రభుత్వం ప్రకటనలపై సిబ్బంది నుంచి ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. నాలుగు దశాబ్దాల కాలం నుంచి అంగన్వాడిలో విధులు నిర్వహిస్తున్న తమకు నాటి ప్రతిపక్ష నాయకును సమయంలో తెలంగాణ ప్రభుత్వం కంటే వేతనంవెయ్యి రూపాయలు ఎక్కువ ఇస్తానంటూఇచ్చిన హామీ, నేటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డినిఆహామీలనే అమలు చేయమంటున్నాముకానీ తాము ప్రభుత్వం తీర్చలేని కోరికలను కోరటం లేదని వారు పేర్కొంటున్నారు. దీనిని ఏ విధమైన రాజకీయ పార్టీల రాజకీయ రంగు పులమనవసరంలేదని స్పష్టం చేస్తున్నారు. పది రోజుల్లో విధులకు హాజరు కాకపోతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని అధికార పార్టీ అధికార ప్రతినిధి పేర్కొనడం దురదృష్టకరమని వాపోతున్నారు. సెలవు దినాలను, పండగ రోజులను సైతం చంటి పిల్లలను, కుటుంబ సభ్యులను వదిలేసి దూర ప్రాంతాల నుంచి వ్యయ ప్రయాసాల కోరుస్తూ విడవకుండా చేస్తున్న తమ సమ్మెకు సానుకూలంగా స్పందించి ఈ అక్క చెల్లెమ్మల సమస్యను పరిష్కరించిచేయూతనిస్తే బాగుంటుందేమోనన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. అలాగే అంగన్వాడి సిబ్బంది సమస్యలను నెరవేర్చేందుకు వీలుగా జీవోలను విడుదల చేయాలని కార్మిక సంఘ నేతలు డిమాండ్ చేస్తున్నారు.

ప్రభుత్వం మెడలు వంచైనా హక్కులు సాధించుకుంటాం

విశాలాంధ్ర-బంటుమిల్లి:- అంగన్వాడి కార్యకర్తలు తలుచుకుంటే సాధించ లేనిది ఏది లేదని, ప్రభుత్వం మెడలువంచైనా సరే తమ హక్కులు సాధించుకుంటామని అంగన్వాడి కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తంచేశారు. బంటుమిల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిదిలోని అంగన్వాడి కార్యకర్తలు వారి సమస్యల పరిష్కారం కోసం తలపెట్టిన సమ్మె బుధవారం 37వ రోజుకు చేరుకుంది. సమ్మెచేస్తున్న అంగన్వాడి కార్యకర్తలకు రాష్ట్ర ప్రభుత్వ షోకాజ్ నోటీసులు పంపించగా, బుధవారం అంగన్వాడి కార్యకర్తలు వాటికి పత్రం ద్వారా సమధానం తెలుపుతూ స్థానిక బస్ స్టాండు సెంటరులో ఏర్పాటుచేసిన దీక్ష శిభిరం నుండి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వరకు సమాధాన పత్రాలతో భారీ ర్యాలితో బయలుదేరి సిడిపిఓ సముద్రవేణి కి అందజేశారు. అంగన్వాడీలకు 500, ఆయాలకు 250 ఇచ్చేవారని, సమిష్టి కృషితో పోరాటాలు చేసి సాధించుకున్నామన్నారు. తక్షణమే అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో పోరాటాన్ని ఉదృతం చేసి ప్రభుత్వం మెడలు వంచైనా సమస్యలు పరిష్కరించుకుంటామని హెచ్చరించారు.

దివిసీమలో సాగునీటి కష్టాలు

పంట కాలువలోని నీరు ప్రధాన రహదారిపైగా మురుగు కాలువలోనికి, ప్రధాన కాలువలోని నీరు మురుగు కాలువల ద్వారా

విశాలాంధ్ర-అవనిగడ్డ : దివిసీమ వ్యాప్తంగా రైతులు పడరాని కష్టాలు పడుతూ ఎన్నడూ లేని విధంగా అవస్థలు ఎదుర్కొంటున్నారు. రైతాంగం 2 వ పంటగా అపరాలు సాగు చేయడంతో అపరాలను తడుపుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడటం పంట కాలువల ద్వారా సాగు నీరు పూర్తి స్థాయిలో రాకపోవడంతో చమురు యంత్రాల ద్వారా ప్రధాన పంట కాలువలోని సాగు నీటిని లిఫ్ట్ ద్వారా పంట పోలాలు తడుపుకునేందుకు రైతులు అహర్నిసలు కష్టపడుతున్నారు. మండల పరిధిలోని మోదుమూడి వంతెన వద్ద ఒకే ప్రాంతంలో ఎన్నడూ లేని విధంగా 20 ఆయిల్ ఇంజన్‌లను ఏర్పాటు చేసి మురుగు కాలువలు నింపుకుని అక్కడ నుండి మరో చమురు యంత్రాల ద్వారా అపరాలు సాగు చేసిన పంట పోలాలను తడుపుకుంటున్నారు. మరో పక్క అవనిగడ్డ- కోడూరు ప్రధాన రహదారిపై ఆయిల్ ఇంజన్‌లను ఏర్పాటు చేసి రహదారిపైగా మురుగు కాలువలోనికి మళ్ళించి మురుగు కాలువలోని నీటిని పంట పోలాల్లోనికి మళ్ళించుకుంటున్నారు. ప్రధాన రహదారిపైకి రైతులు నీటిని విడుదల చేయడంతో ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. రాత్రి, పగలు రైతులు పడే కష్టం కన్నా వాహనదారుల కష్టం ఏమంత పెద్ద సమస్య కాదని వాహనదారులే ఆ ప్రాంతంలో దిగి వాహనాలను నడిపించుకుంటూ వెలుతున్నారు.

ఓటుపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం : ఓటుపై పూర్తి అవగాహన కలిగి ఉండి సమర్ధుడైన నాయకుడిని ఎన్నుకోవాలని ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దేవరపల్లి సురేష్ బాబు అన్నారు. కృష్ణా జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటుచేసిన మోడల్ పోలింగ్ కేంద్రాన్ని బుధవారం సందర్శించిన ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మొట్టమొదటిసారి కృష్ణా జిల్లాలో మోడల్ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం హర్షనీయమని, ప్రతి ఒక్కరూ ఓటు వేసేటప్పుడు పోటీ చేసిన అభ్యర్థి యొక్క నీతి నిజాయితీ, నిబద్ధత, నిస్వార్ధం, బంధుప్రీతి, తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కుల మతాలు, పార్టీలకతీతంగా అభ్యర్థిని ఎన్నుకోవాలని, కృష్ణాజిల్లాలో మోడల్ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసిన కలెక్టర్ రాజాబాబును అభినందిస్తూ, ఓటర్లందరూ ఈ కేంద్రాన్ని సందర్శించారు.

చంద్రబాబు రాకకు గుడివాడ సిద్ధం

-శరవేగంగా సాగుతున్న సభ పనులు -లక్షకు పైగా వస్తారని అంచనా
-28 ఎకరాలను రా... కదిలిరా సభకు స్వచ్ఛంధంగా ఇచ్చిన రైతులు

విశాలాంధ్ర-గుడివాడ : ఈ నెల 18వ తేది గురువారం నందమూరి తారకరామరావు జయంతి సందర్బంగా కృష్ణజిల్లాలోని గుడివాడలో టిడిపి అధినేత చంద్రబాబు రా.. కదలి రా.. పేరుతో జరిగే బహిరంగ సభకు గుడివాడ రూరల్ మండలంలోని మల్లాయిపాలేంలో జాతీయ రహదారి వెంబడి అలంకృత ఫంక్షన్ హాల్ ఎదురుగా పంటపోలాలో సర్వాంగ సుందరంగా సిద్దమతుంది. రైతులు స్వచ్ఛంధంగా 28 ఎకరాలు పంటపొలాలు బహిరంగ సభక ఇవ్వడం విశేషం. గుడివాడ నియోజకవర్గ ఇన్‌చార్జి వెనిగండ్ల రాము అధ్వర్యంలో నిర్వహించే రా కదలిరా సభకు సుమారు లక్షకు పైగా టిడిపి అభిమానులు తరలిరానుట్లు అంచనా దృష్టిలో పెట్టుకుని సర్వం సిద్ధం చేస్తున్నారు. గుడివాడ గడ్డ తన అడ్డాగా చెప్పుకునేమాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నానికి చెప్పపెట్టులా ఉండేలా భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నారు. ట్రాఫిక్‌కు ఎంటువంటి ఆంతరాయం కలుగకుండా వాహనాల పార్కింగ్ 15 స్థలాలను సిద్ధం చేశారు. సభకు వచ్చే వారికి ఎంటు వంటి ఆసౌకరం గ్యాలరీలను ఏర్పాటు చేస్తున్నారు.

సభాసలి వద్ద హెలీప్యాడ్‌కు ఏర్పాటు...

గతంలో చంద్రబాబు గుడివాడ పర్యటన నేపద్యంలో నిమ్మకూరు నుండి రోడ్‌షోకు విశేష స్పందనకు జనవాహిన రాకతో అలస్యమైన కారణంగా గురువారం జరిగే సభలో ఇబ్బంది కల్గకుండ, సభాస్థలాం వద్దే ప్రతేక హెలీప్యాడ్‌ను ఏర్పాటు చేశారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో గుడివాడలో నిర్వహించే రా.కదిలిరా కార్యక్రమానికి రాష్ట్ర,జిల్లా స్థాయి నాయకులు భారీగా వచ్చేల నాయకులు కృషి చేస్తున్నారు.

అక్రమంగా నగదు తరలిస్తే సీజ్ చేస్తాం

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఏ విధమైన ఆధారాలు లేకుండా అక్రమంగా నగదు, మద్యం వంటివి సరఫరా చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని డిఎస్పీ మురళీధర్ అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పోలీసు సిబ్బంది ముమ్మరంగా తనిఖీలు ప్రారంభించారు. తనిఖీలలో భాగంగా బుధవారం మండల పరిధిలోని పులిగడ్డ చౌరస్తా వద్ద ఎ.ఎస్.ఐ పోతన ప్రసాద్ ఆద్వర్యంలో వాహనాలు తనిఖీలు నిర్వహించారు.

ఎండను లెక్కచేయకుండా నిరసన దీక్ష

విశాలాంధ్ర-కూచిపూడి : తమ సమస్యల పరిష్కారానికి గత 36 రోజులుగా పట్టు వదలకనిరవధికసమ్మె, రిలే నిరాహార దీక్షలు చేస్తున్న అంగన్వాడీ సిబ్బంది 37వ రోజైనబుధవారం ఎండ వేడిమిని సైతం లెక్కచేయకుండా మొవ్వ ఐసిడిఎస్ కార్యాలయ ప్రాంగణం వద్ద ఆరుబయట కూర్చొని నిరాహార దీక్ష కొనసాగించారు. మొవ్వ, ఘంటసాల, చల్లపల్లి మండలాలకు సంబంధించినఅంగన్వాడి సిబ్బంది సమస్యల పరిష్కారం పై దృష్టి పెట్టకుండా మంకుపట్టు పట్టి దాటవేసే సమాధానాలు చెబుతున్న ప్రభుత్వ వైఖరి పై వారంతా ఆందోళన వ్యక్తం చేస్తూ నినాదాలతో సాయంత్రం వరకు నిరాహార దీక్ష చేశారు. వీరికి కార్మిక సంఘాలు మద్దతు ఇచ్చాయి.

31వార్డులో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-గుడివాడ : జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు ఎంతో ఉపయోగకరమాని మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ అన్నారు. బుధవారం స్థానిక 14, 36వ వార్డులలో జగనన్న ఆరోగ్య సురక్ష ఫేస్-2 నిర్వహించి ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణి చేశారు. అనతరం నాగవరపాడులోని అంబేద్కర్ విగ్రహం వద్ద సామాజిక సమతా సంకల్పంలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా నాయకులు మండలి హనుమంతురావు, వార్డు పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

గుడివాడ సభ జయప్రదంచేయాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : గుడివాడలో ఈ నెల 18న జరగనున్న టిడిపి బహిరంగ సభను జయప్రదం చేయాలని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశం గాంధీక్షేత్రంలో నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పాల్గొని ప్రసంగించారు. ఈ నెల 18 వ తేది గురువారం గుడివాడలో తెలుగుదేశం పార్టీ ఆద్వర్యంలో నిర్వహించనున్న బహిరంగ సభకు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుదు పాల్గోననున్నారని, కావున నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు అభిమానులు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలన్నారు. గడిచిన నాలుగున్నర సంవత్సరాలుగా వైసిపి అరాచక పాలనలో ప్రజలు అనేక అవస్థలు పదుతున్నారని సైకో పాలనను రాష్ట్రం నుండి తరిమి కొట్టడానికి గుడివాడలో నిర్వహించనున్న రా...... కదలిరా..... సభకు నారా చంద్రబాబునాయుడుకు ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది గొట్టిపాటి వెంకట రామకృష్ణప్రసాద్, దాసరి రాజా, ఐపిసి కర్ణకుమార్, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్, తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, మోపిదేవి జడ్.పి.టి.సి మెడబలిమి మల్లిఖార్జునరావు, జిల్లా పార్టీ మహిళా కార్యదర్శి పైడిపాముల కృష్ణకుమారి, నియోజకవర్గ పార్టీ మహిళా అధ్యక్షురాలు బండె కనకదుర్గ, అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు, మోపిదేవి, చల్లపల్లి, ఘంటశాల మండలాల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, మెండు లక్ష్మణరావు, బండె శ్రీనివాసరావు, నడకుదిటి జనార్ధనరావు, మోర్ల రాంబాబు, తుమ్మల చౌదరి బాబు, పర్చూరి సుభాష్ చంద్రబోస్, గుత్తికొండ కళ్యాణ్, విశ్వనాధపల్లి పాప లతో పాటు 6 మండలాల నుండి ఆ పార్టీ నేతలు పాల్గోన్నారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణకు తరలి రావాలి : ఎమ్మెల్యే కైలే

విశాలాంధ్ర-కూచిపూడి : ఈనెల 19న విజయవాడ పిడబ్ల్యుడి గ్రౌండ్స్ లో నిర్వహించే భారత దేశంలోనే అత్యంత ఎత్తుగల 125 అడుగుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారీ విగ్రహం ఆవిష్కరణకు ఈ ప్రాంతం నుంచి అధిక సంఖ్యలో ప్రజలు హాజరుకావాలని పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలేఅనిల్ కుమార్ పిలుపునిచ్చారు. మొవ్వ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొండేటి ఇందిరఅధ్యక్షతన బుధవారం మధ్యాహ్నం నిర్వహించిన"అంబేద్కర్ విగ్రహావిష్కరణ నిర్వాహక కార్యక్రమం"లో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అణగారిన వర్గాలకు నిలువెత్తు నిదర్శనమైన బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకుని సఫలీకృతులైనారని పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనను అమలు చేస్తున్న ఘనత ఆయనకే దక్కుతుందని పేర్కొంటూ దేశంలో ఎక్కడా లేని విధంగా 400 కోట్ల రూపాయల వ్యయంతో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని స్థాపించి పలువురికి ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండేటి ఇందిర, జడ్పిటిసి రాజులపాటి పార్వతి, వైస్ ఎంపీపీ కందుల వెంకట కోటేశ్వరరావు (కొండలు), మొవ్వసర్పంచ్ తూము పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

రా కదలిరా సభను జయప్రదం చేయండి: చలసాని

విశాలాంధ్ర-పెదపారుపూడి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొననున్న రా కదలిరా సభ ఈనెల 18వ తేదీన గుడివాడలో జరుగుతున్నందున టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా ఇచ్చిన పిలుపుమేరకు మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబులు ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు.

పమిడిముక్కల ఎస్ఐ బదిలీ

విశాలాంధ్ర-పమిడిముక్కల: పమిడిముక్కల ఎస్ఐ గా పనిచేస్తున్న కిషోర్ కుమార్ ని ఎన్నికల బదిలీలో భాగంగా కాకినాడ కు బదిలీ చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ పనిచేసిన కొద్ది కాలం లో ప్రజాప్రతినిధులు అధికారులు అందరూ సహకరించారని తెలిపారు.నూతన ఎస్ఐ గా ఇంకా ఎవర్ని నియమించలేదని అన్నారు.

అంబేద్కర్ స్మృతివనం ఆవిష్కరణ విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పెడన : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విజయవాడ నగరంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృతి వనం ఆవిష్కరణ కార్యక్రమంను విజయవంతం చేసేందుకు తరలిరావాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెడన నియోజవర్గ ఇన్చార్జ్ ఉప్పాల రాము పిలుపునిచ్చారు. స్థానిక 16 వార్డులోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో బుధవారం పార్టీ ఇంచార్జ్ ఉప్పాల రాము నియోజకవర్గంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షులు, సచివాలయ మండల కన్వీనర్ల తో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఉప్పాల రాము మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విజయవాడ స్వరాజ్య మైదానంలో 403 కోట్ల రూపాయల వ్యయంతో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృతి వనం నిర్మించారని తెలిపారు. ఈనెల 19వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృతివనంను ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆవిష్కరణ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగకుమారి ప్రసాద్, ఎంపీపీలు రాజులపాటి వాణి అచ్యుతరావు, కూనసాని గరుడ ప్రసాద్, జడ్పిటిసిలు మలిశెట్టి వెంకటరమణ రాజబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్లు మొహమ్మద్ ఖాజా, బైలపాటి జ్యోతి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బందారు మల్లికార్జునరావు, కొండవీటి నాగబాబు, సుజ్ఞానం మహేష్, సచివాలయాల కన్వీనర్లు మతిన్ ఖాన్, బెజవాడ నాగబాబు, ఏఎంసీ చైర్మన్లు గరికపాటి చారుమతి రామానాయుడు, కొల్లాటి బాలగంగాధరరావు, వైసీపీ నాయకులు మట్ట నాగబాబు, మందపాటి ప్రదీప్, కోడూరి శీను, జక్క రాజేష్, బుర్ర మహేష్, ముత్యాల మురళి, తదితరులు పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణ విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పమిడిముక్కల : బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా,,బాబా సాహెబ్ అంబేద్కర్ స్మృతి వనం ఆవిష్కరణ లో మన నియోజకవర్గ ప్రజలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. బుధ వారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరచడానికి,వారి హక్కులను పరిరక్షించేందుకు నిరంతరం కృషి చేసిన యోధుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని మన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆయన స్మృతి వనం ఏర్పాటు చేసి అందరి హృదయాలలో నిలిచిపోయారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యంపిపి కాసాని వేద సుప్రజ జెడ్పీటీసీ యేనుగ వెంకట రమణ కుమారి వైస్ యంపిపి లు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య వైసీపీ నాయకులు శొంఠి వెంకటేశ్వరరావు, యేనుగ మస్తాన్ రావు, పి.చంద్రపాల్ యం.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర్య వేడుకలకు సిద్ధం కావాలి

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం: గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సంసిద్ధం కావాలని సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ అధికారులను ఆదేశించారు.బుధవారం మధ్యాహ్నం నగరంలోని కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో సంయుక్త కలెక్టర్ డిఆర్‌ఓ పెద్దిరోజాతో కలిసి గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 26వ తేదీన గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించేందుకు పోలీసు కవాతు మైదానాన్ని అన్ని విధాల సిద్ధం చేయాలని,జాతీయ పతాక ఆవిష్కరణకు, పోలీసు గౌరవ వందనం, పోలీస్ బ్యాండ్, గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు సజావుగా చేయాలన్నారు.విధి నిర్వహణలో అత్యంత ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించేందుకు జిల్లా అధికారులు వారి కార్యాలయ సిబ్బంది పేర్లను ప్రతిపాదించి పంపాలన్నారు.పోలీసు కవాతు మైదానంలో సీటింగ్, షామియానా, ప్రోటోకాల్ ఏర్పాటు పక్కాగా చేసి వేదికను సర్వాంగసుందరంగా అలంకరించాలన్నారు. పాఠశాల విద్యార్థులచే జాతీయ సమైక్యతను, సమగ్రతను ప్రతిబింబించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలను వివరించే విధంగా శకటాలను, ప్రదర్శనశాలలను ఏర్పాటు చేయాలని, వేడుకల్లో పాల్గొంటున్న వారికి ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తిన వైద్య సేవలు అందించేందుకు వైద్య ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. వేడుకలకు ఎలాంటి అంతరాయము కలగకుండా నిరంతరం విద్యుత్ సరఫరా కల్పించాలన్నారు. మైదానం అంతా పరిశుభ్రంగా . ఉంచడంతోపాటు వేడుకలకు హాజరయ్యే విద్యార్థులు, ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. జిల్లా కలెక్టర్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడే ప్రసంగపాఠాన్ని తయారు చేసేందుకు వీలుగా అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ఈనెల 21వ తేదీలోగా వారి పరిధిలో అమలవుతున్న వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల వివరాలను అందజేయాలన్నారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఎ డ్వామా పీడీలు పీఎస్ఆర్ ప్రసాద్ జి వి సూర్యనారాయణ డీఈవో తహేర సుల్తానా, డీఎస్ఓ పార్వతి, ఐసిడిఎస్ పిడి సువర్ణ, జిల్లా వ్యవసాయ అధికారిణి ఎన్ పద్మావతి, డి సి ఓ ఫణి కుమార్, ఉద్యాన అధికారిణి జై జ్యోతి, డిటిడబ్ల్యూ ఓ ఫణి ధూర్జటి, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

స్మృతివనం ప్రారంభోత్సవానికి తరలిరావాలి

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం,స్మృతివనం ప్రారంభోత్సవానికి జిల్లావ్యాప్తంగా ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కృష్ణాజిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు షేక్ షాహిద్ బాబు కోరారు. సామాజిక సమత సంకల్పం కార్యక్రమంలో భాగంగా జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం కృష్ణాజిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్ (పాత లక్ష్మీ టాకీస్ సెంటర్) లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆయన పలువురు అధికారులు, దళిత నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా సోషల్ వెల్ఫేర్ డి డి షేక్ షాహిద్ బాబు మీడియా ను ఉద్దేశించి మాట్లాడుతూ, ఎంతో చరిత్రాత్మకమైన స్వరాజ్ మైదానంలో 20 ఎకరాల విస్తీర్ణంలో 400 కోట్ల రూపాయలతో 125 అడుగుల ఎత్తు ఉన్న డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఈనెల 19న రాష్ట్ర ముఖ్యమంత్రి ఆవిష్కరిస్తారన్నారు. విగ్రహంతో పాటు 3,000 మంది కూర్చునే మల్టీ కన్వెన్షన్ హాల్, ఓపెన్ థియేటర్, లైబ్రరీ, ధ్యానం కోసం ప్రత్యేక హాల్ గ్రీనరి ఏర్పాటు చేసి అద్భుతమైన కళాఖండంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దిందన్నారు. గురువారం (18వ తేదీన) జిల్లా కేంద్రమైన మచిలీపట్నం కోనేరు సెంటర్ నుండి లక్ష్మీ టాకీస్ (డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడలి) వరకు మారతాన్ పరుగు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపిన మార్గంలో పయనిస్తామని మద్దతు తెలుపుతూ, భారత రాజ్యాంగంలోని ఉపోద్ఘాతంతో ప్రతిజ్ఞ చేస్తూ జిల్లాలో 27,432 మంది ఫ్లెక్సీ బ్యానర్ పై సంతకాలు చేశారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత జాయింట్ ఆక్షన్ కమిటీ చైర్మెన్, రా ష్ట్ర క్రిస్టియానిటీ మైనార్టీ కార్పొరేషన్ సభ్యుడు జక్కుల ఆనందబాబు, దళిత నాయకులు బూరుగు రామారావు, శీనయ్య, గుమ్మడి విద్యా సాగర్, అరిసె శ్రీహరి, కర్రా సునీల్ కుమార్, బేతపూడి మనోహర్, మద్దాల కృష్ణకుమార్, కొసనం క్రాంతి కుమార్, మునిసిపల్ కో ఆప్షన్ సభ్యురాలు మట్టా తులసమ్మ, పలువురు ఎస్.సీ. ఎస్టీ, బీసీ మైనారిటీ సంక్షేమ సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

అంబేద్కర్ భావజాలంతో సంక్షేమ పాలన

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భావజాలాన్ని పునికి పుచ్చుకుని సామాజిక న్యాయం సాధికారితలను అన్ని రంగాల్లో సృష్టించి సంక్షేమ ఫలాలను అన్ని వర్గాలకు అందించే విధంగా పాలన సాగిస్తున్నామని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖామంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. ఈనెల 19న అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహం, స్మృతి వనం ప్రారంభోత్సవ ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక తుమ్మలపల్లి కళాక్షేత్రంలో విద్య, సామాజిక న్యాయం, సౌభ్రాతృత్వం అంశాలపై నిర్వహించిన సదస్సుకు మంత్రి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదరికం విద్యకు అడ్డు కాకాకూడదని, ఉన్నత విద్యకు దూరం కాకుండా ఉండాలని కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తున్నామన్నారు. బడుగు, బలహీన, అణగారిన వర్గాల వారికి సామాజిక న్యాయం అందించాలనే ఆలోచనతో రాజకీయ, సామాజిక, ఆర్థిక, విద్య పరమైన అంశాలలో పలు కార్యక్రమాలు అమలు చేస్తూ చిట్టచివరి కూటుంబానికి కూడా సంక్షేమ ఫలాలు అందిస్తున్నామన్నారు. జవాబుదారీ తనం, పారదర్శకత, అవినీతిరహిత సమర్ధవంతమైన పరిపాలనను జగనన్న ప్రభుత్వం ద్వారా చేసినట్లు తెలిపారు. కేంద్రం విద్యా హక్కు చట్టాన్ని తీసుకువస్తే దాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రాధమిక స్థాయి నుంచి ఆంగ్ల విద్యలో భోదిస్తోందన్నారు. సామాజిక న్యాయంలో భాగంగా అంబేద్కర్ స్పూర్తితో 70శాతం పదవులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు క్యాబినేట్, కార్పొరేషన్ చైర్మన్‌లు, పాలక మండలి సభ్యులుగా నియమించినట్లు తెలిపారు. మరో మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ మన రాజ్యాంగం ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా నిలుస్తుంద న్నారు. దేశంలో అసమానతలు రూపుమాపి పేదవారి స్థితిగతులు మెరుగుపర్చేం దుకు రాజ్యాంగ వ్యవస్థ ద్వారా హక్కు, అవకాశం కల్పించిన వ్యక్తి అంబేద్కర్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎం.విష్ణువర్ధన్, సోషల్ జస్టిస్ అడ్వైజర్ ప్రభాకరరావు, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మి, పంచాయితీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, సాంఘీక సంక్షేమ శాఖ ప్రిన్సిపుల్ సెక్రటరీ జయలక్ష్మి, హ్యాండ్‌లూమ్స్ అండ్ టెక్స్ టైల్స్ సెక్రటరీ సునీత, స్వచ్ఛంద్ర కార్పొరేషన్ ఎండీ చంద్రుడు, సివిల్ సప్లై కార్పొరేషన్ వీసీ అండ్ ఎండీ వీరపాండియన్; జేసీ డా.సంపత్‌కుమార్, సబ్ కలెక్టర్ అతిదిసింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్య, సామాజిక న్యాయం, సౌభ్రాతృత్వం అంశాలపై సదస్సు నిర్వహించారు.

అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు అన్ని ఏర్పాట్లు : కలెక్టర్

స్థానిక పీడబ్యూటీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేయనున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు అధికారులు, ప్రజా ప్రతినిదులు సమిష్టిగా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. స్థానిక పీడబ్యూటీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేయనున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట ఏర్పాట్లును కలెక్టర్ బుధవారం పరిశీలించారు. గ్యాలరీ ఏర్పాటుకు జరుగుతున్న ప్రత్యేక ఏర్పాట్లు పరిశీలించిన ఆయన స భికుల రాకపోకలకు అనువైన రీతిలో మార్గాలు ఉండాలన్నారు. వేదికపై ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అదిదులు ఆశీనులయ్యేలా అవసరమైన ఏర్పాట్లు, రాకపోకలను సూచించే బోర్డులు, ప్రదేశ ద్వారాం వద్ద రక్షణ చర్యలు, మంచి నీరు, వేదిక ముందుండాల్సిన కాళీ స్థలం, విలేఖర్లు, ప్రజా ప్రతినిదులు, రాజకీయ ప్రముఖులు, అంబేద్కర్ వాదులకు వేరువేరుగా క్రమ పద్దతిలో సీటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. వేదికకు దూరంగా ఉన్నవారు ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు వీలుగా ఎల్ఇడీ తెరలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం నిర్వాహణ మనకు దక్కిన అద్వితీయ అవకాశంగా భావించి జిల్లా యంత్రాంగం కృషి చేయాలన్నారు. వేదిక పరిశీలన అనంతరం అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట ప్రాంగణంలో జరుగుతున్న పనులను పరిశీలించి ప్రారంభ ఏర్పాట్లు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజల రద్దీ, భద్రత చర్యలు, సాధారణ పౌరులకు అసౌకర్యం లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూశించారు. ఈ కార్యక్రమం పూర్తి అయ్యేంత వరకు వివిధ స్థాయిల అధికారులు ఏర్పాట్లు కింది స్థాయి అధికారుతో చర్చిస్తూ విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని నాని, సీఎం కార్యక్రమాల సమన్వయ కర్త తలశిల రఘురామ్, ఎమ్మెల్యే వీ.శ్రీనివాసరావు, వైసీపీ తూర్పు నియోజక వర్గం ఇన్‌చార్జి దేవినేని అవినాష్, సీపీ కాంతిరాణా టాటా, నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పాల్గొన్నారు.

టేనర్ పేటలో మంచినీటి కష్టాలు

- స్పందించిన ఏఈ - ట్యాంకర్ తో మంచి నీటి సరఫరా
-సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు ధూళిపూడి వెంకటరమణబాబు

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): కొండ ప్రాంతవాసుల మంచినీటి కష్టాలు తెలుసుకొని పర్యటించిన సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు ధూళిపూడి వెంకట రమణబాబు బృందం. సీపీఐ 47వ డివిజన్ ఆధ్వర్యంలో టేనర్ పేట కొండ ప్రాంత పర్యటన సందర్భంగా సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు ధూళిపూడి రమణబాబు మాట్లాడుతూ కొండ ప్రాంతంలో టెనర్ పేట గండమాల అచ్చమ్మ వీధి, యలపర్తి బిక్షాలు వీధి, ఐజాక్ వీధి, జొన్నలగడ్డ మస్తాన్, పెద మస్తాన్ వీధిలలో స్థానికుల మంచినీటి కష్టాలను తెలుసుకోగా ఆందోళన కలిగించిందన్నారు. సాధారణంగా వేసవిలో తాగునీటి కష్టాలు ఉంటాయి కానీ, చలికాలంలో సంక్రాంతి పండగ రోజులలో కూడా తాగునీటికి కష్టాలు, స్నానానికి కూడా నీళ్ల లేక పడిన ఇబ్బందులు తప్పలేదని స్థానికులు తెలపటం బాధ కలిగించిందన్నారు. గత ఐదు నెలలుగా మంచినీటి కష్టాలు పడుతున్నా, స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం సబబు కాదన్నారు. నిత్యం ఇంటింటికి తిరిగే నాకు ఆరోగ్య సమస్యతో గత ఐదు నెలలుగా తిరగలేక పోయానని స్థానిక ప్రజలకు తెలిపి, వెంటనే వాటర్ సెక్షన్ అధికారి ఏఈ రాజేష్ కు ఫోన్ చేసి మంచినీటి సమస్యను వివరించగా వెంటనే స్పందించి, వాటర్ ట్యాంక్ పంపించి స్థానికులకు మంచినీటిని అందించారని తెలిపారు. గత పది రోజులుగా కొండ ప్రాంతంలో బూస్టర్ ద్వారా మంచి నీటిని సరైన సమయానికి అందించకుండా, వేలాపాల లేకుండా, అర్ధరాత్రి, మిట్ట మధ్యాహ్నం సమయాల్లో కేవలం 30 నిమిషాలు మాత్రమే మంచి నీటిని వదలటంతో స్థానికులకు కష్టాలు ఎదురవుతున్నాయన్నారు. బూస్టర్ సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచాలని కోరారు. అదీకాక పైపులైన్ల కోసం రోడ్లు తవ్వి రెండు నెలలు గడుస్తున్నా పూర్తి చేయకపోవడం మరొక కారణమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ 47వ డివిజన్ కార్యదర్శి రెడపంగు మైకేల్, టిడిపి డివిజన్ అధ్యక్షులు నమ్మి భాను ప్రకాష్, మరుపిళ్ళ దుర్గారావు, కట్టా శౌరి, తదితరులున్నారు.

అంబేద్కర్ స్మృతి వనం ప్రారంభోత్సవానికి ప్రజలు తరలి రావాలి !

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృతి వనం ప్రారంభోత్సవమునకు రాష్ట్రం నుండి లక్షల మంది తరలి రావాలి అని సుమమాల సేవా సంస్థ, రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు కాలే పుల్లారావు పిలుపు నిచ్చారు.బుధవారం వారి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 19న భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన, అత్యంత ఖరీదైన అంబేద్కర్ విగ్రహము-స్మృతి వనం దాని ప్రత్యేకతలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎక్స్పీరియన్స్ సెంటర్,బుద్ధిష్ట్ మెడిటేషన్ హాల్ ,కన్వెన్షన్ సెంటర్ ,12000 పుస్తకములతో గ్రంథాలయం,మినీ థియేటర్, అంబేద్కర్ జీవితంలో జరిగిన సంఘటనలు, సినిమాలు ,ఫుడ్ కోర్టు, చిన్నారులకు ప్లే ఏరియా గార్డెన్‌లు, మ్యూజికల్ వాటర్ ఫౌంటెన్లు ఉన్నాయన్నారు.నగర నడిబొడ్డున పిడబ్ల్యుడి గ్రౌండ్స్ లో 210 అడుగుల ఎత్తులో ప్రపంచము గర్వపడే విధముగా పర్యాటక కేంద్రమును 404 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న అంబేద్కర్ ఆలోచన విధానంతో పరిపాలన సాగిస్తూ ఎస్సి, ఎస్టీ, బీసీ మైనార్టీ ప్రజలకు మంచి పరిపాలన అందిస్తున్న మనసున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. అంబేద్కర్ విగ్రహ కమిటీ చైర్మన్,సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మెరుగు నాగార్జునకు సుమమాల సేవా సంస్థ తరపున అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సుమమాల సేవా సంస్థ అధ్యక్షులు కనిగంటి భాస్కరరావు, కార్యదర్శి షాలేము రాజు,కోశాధికారి తెనాలి సాయిబాబు,జాన్ రత్నం,రాధాకృష్ణ ,సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

15వ డివిజన్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిభిరం

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష 2వ విడత కార్యక్రమంలో భాగంగా బుధవారం తూర్పు నియోజకవర్గం 15వ డివిజన్ 69వ సచివాలయం కొల్లిపరవారి వీధిలోని శ్రీ సాయి బాలా విద్యాలయంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్‌లో డివిజన్ వైసీపీ ముఖ్య ముఖ్యఅతిథిగా నగర డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ పాల్గొన్నారు. ఈ వైద్య శిభిరాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె ఈ వైద్య శిభిరంలో నిర్వహించే వైద్య పరీక్షలు గురుంచి వైద్యారోగ్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ల చల్లారావు, డివిజన్ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి, డా.చంద్రమని, డా.చక్రవర్తి, డా.ఐశ్వర్య, మాక్స్ విజన్ డా.నారాయణరావు, శివపార్వతి, గల్లా వెంకటేశ్వరరావు మాస్టర్ పూర్ణ, రమణారెడ్డి, రాయపాటి ద్వారా, పట్టాభి, ప్రభాకర్, వేట నాని, రామలక్ష్మణ్, సచివాలయం ఆరోగ్య కార్యకర్తలు, ఆశ వర్కర్‌లు, సచివాలయం సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, ఆర్పీలు, వాలంటీర్స్, డివిజన్ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర-మచిలీపట్నం : మచిలీపట్నం మండలం, తాళ్లపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో 1997-98 విద్యా సంవత్సరంలోని 10వ తరగతి చదివిన విద్యార్థుల సమ్మేళనం ఆనందోత్సాహాల మధ్య జరిగింది. బుధవారం ఆనాటి విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాల వద్ద కలుసుకుని సందడి చేశారు. తాము కూర్చున తరగతి గదుల్లో కలియ తిరుగుతూ నాటి తీపి జ్ఞాపకాలను, చదువుకున్న విషయాలను, గురువులు చెప్పిన పాఠ్యాంశాలను నెమరు వేసుకున్నారు. విద్యార్థినీ విద్యార్థులు కుటుంబ సమేతంగా విచ్చేసి ఒకరినొకరు పరిచయం చేసుకున్నారు. భోజన విరామం తరువాత ఆనాటి వారి గురువులు ప్రథమశ్రేణి తెలుగు పండితులు కొల్లూరి రామమోమన్‌రావు,ద్వితీయ శ్రేణి తెలుగు పండితులు, కేవీ నరసింహారావు, సీహెచ్.శ్రీరామచంద్రమూర్తితో పాటు ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు ఎం.జోత్స్న, ఇతర ఉపాధ్యాయులను సన్మానించారు. విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఆద్యంతం సరదాగా గడిపారు.

పోలీసుల తనిఖీల్లో రూ.3.72 కోట్ల మద్యం, నగదు, ఆభరణాలు స్వాధీనం

-సీపీ కాంత్రి రాణా టాటా

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : నగరంలో గస్తీని ముమ్మరం చేయటం జరిగిందని, ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనరేట్‌లో జనవరి ఒకటవ తేది నుంచి 15వ తది వరకు పోలీసుల నిర్వహించిన తనిఖీల్లో రూ.3కోట్ల విలువైన అక్రమం పట్టుబడిందని పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా తెలిపారు. ఈ మేరకు కమీషనర్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాల్లోని అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిధిలో లా అండ్ ఆర్డర్, ఎస్‌ఈబీ కలిసి పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి తనిఖీ చేసినట్లు చెప్పారు. అక్రమంగా తరలిస్తున్న మద్యం, బంగారం, వెండి ఆభరణాలతో పాటు నగదును స్వాధీనం చేసుకోవటం జరిగింది. మద్యం విలువ రూ.90,50,700 ఉందన్నారు. అదే విధంగా బంగారం ఒక కేజీ 198 గ్రాములు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. బంగారం విలువ రూ.76,29,425 ఉంటుందన్నారు. వెండి 28.613 గ్రాములు ఉందని, దాని విలువ రూ.20,60,136 ఉంటుందన్నారు.

రేపు జిల్లాలో ట్రాఫిక్ మళ్లింపు

విశాలాంధ్ర-విజయవాడ : సామాజిక న్యా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ ప్రారంభోత్సవ సభ కార్యక్రమం జందర్భంగా జిల్లాలో ట్రాఫిక్ మళ్లింపు చేపట్టనున్నట్లు పోలీస్ కమీషర్ కాంతి రాతా టాటా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 19వ తేది ఉదయం 6 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు విజయవాడ వెలుపల, నగరంలో భారీ, మధ్య తరహా రవాణా వాహనాల ట్రాఫిక్ నియంత్రణ ఉంటుందన్నారు. హైదరాబాద్-విశాఖపట్నం రూట్‌లో ప్రయాణించే వాహనాలు ఇబ్రహీంపట్నం వద్ద నుంచి జి.కొంటూరు-మైలవరం, నూజివీడు-హనుమార్ జంక్షన్ వైపుకు మళ్లిస్తున్నట్లు చెప్పారు. చెన్నై-విశాఖపట్నం వైపు ప్రయాణించే వాహనాలు హనుమాన్ జంక్షన్ బైపాస్ మీదుగా గుడివాడ-పామర్రు, అనిగడ్డ-రేపలె&- బాపట్ల-చీరాల-త్రోవగుంట- ఒంగోలు జిల్లా మీదుగా మళ్ళించటం జరుగుతుందన్నారు. గుంటూరు-విశాఖపట్నం వైపు ప్రయాణించే వాహనాలు బుడంపాడు వద్ద తెనాలి, వేమూరు, కొల్లూరు, వెల్లటూరు జంక్షన్, పెనుమూడి బ్రిడ్జి మీదుగా అవనిగడ్డ, పామర్రు, గుడివాడ, హనుమాన్ జంక్షన్ మీదుగా ప్రయాణించాల్సి ఉందన్నారు. చెన్నై-హైదరాబాద్ వైపు ప్రయాణించే వాహనాలు మేరదమెట్ల, అద్దంకి, పిడుగురాళ్ల, నడికుడి, మిర్యాలగూడ, నల్గొండ, నార్కెట్‌పల్లి మీదుగా ప్రయాణించాల్సిన ఉందని వివరించారు.

సామాజిక న్యాయ మహాశిల్పం ఆవిష్కరణకు కదలి రండి !

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : సామాజిక న్యాయ మహాశిల్పం అవిష్కరణ కు రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న ఉద్యోగులు,వివిధ డిపార్ట్మెంట్లలో పనిచేయుచున్న ఉద్యోగస్తులు, అంబెద్కర్ వాదులు, బడుగు బలహీన వర్గాల ప్రజలు లక్షలాదిగా పాల్గొని ఆ మహనీయునికి ఘనమైన నివాళులు అర్పించవలసిందిగా అల్ ఇండియా ఎస్సీ & ఎస్టి రైల్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ జోనల్ సెక్రటరీ గూటాల పాపారావు పిలుపునిచ్చారు. బుధవారం రైల్వేస్టేషన్ దగ్గరలో ఉన్న వారి కార్యాలయంలో విజయవాడ డివిజన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ భారత దేశానికి చేసిన సేవలకు గుర్తుగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై ఎస్ జగన్ మహాన్ రెడ్డి 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటుచేసి ఆవిష్కరిస్తున్న సందర్భముగా ఆల్ ఇండియా ఎస్సి& ఎస్టి రైల్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ తరుపు నుండి ధన్య వాదాలు శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు.125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని 404 కోట్లతో ప్రభుత్వం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని అన్నారు. భవిష్యత్ తరాలకు అంబేద్కర్ వంటి ఒక మహా పురుషని జీవిత గాథ తెలుసుకునేందుకు ఈ సామాజిక న్యాయ మహా శిల్పం ఒక దిక్సూచిగా నిలుస్తుందన్నారు. ఈ సమావేశంలో కె రమేష్ గారు (డివిజనల్ ప్రెసిడెంట్), శ్రీయెన్ వి రమణయ్య (డివిజనాల వర్కింగ్ ప్రెసిడెంట్)బి రాజీవ్ (అడిషనల్ డివిజనల్ సెక్రటరీ),బి ఎ నాయక్ గారు (డివిజనల్ ట్రెజరర్),వివి రత్నం, వై యోహాను,జి ఆనందరావు గారు (సెక్రటరీ- ట్రాక్ మెషిన్), ఎస్ వెంకట శేషయ్య (సెక్రటరీ- ఎలక్ట్రికల్), జాషువా (ప్రెసిడెంట్ - ఎలక్ట్రికల్), శ్రీవి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

పశుపోషణకు విరాళం

విశాలాంధ్ర-నందిగామ: నందిగామ పట్టణానికి చెందిన ఎన్ ఎస్ ఆర్ చారిటబుల్ సొసైటీ స్థాపనకు మార్గదర్శకులు కీర్తిశేషులు నందిరాజు శ్రీహరి రావు 78వ జయంతి పురస్కరించుకొని వారి కుమారులు మరియు కుమార్తె నందిరాజు ప్రకాష్, రాజా హనుమంత రావు, జ్యోత్స్న పల్లగిరి కొండపై గల గోశాలలో ఒకరోజు పోషణ నిమిత్తం బుధవారం రూ.3116 గోశాల నిర్వాహకులు వందేమాతరం అశోక్ కి అందజేసినారు. ఈ కార్యక్రమం లో ట్రస్టు సభ్యులు మరియు మనుమలు సాయిమణి, నేహాంత్ మను మరాలు మేఘన పాల్గొన్నారు.

భావితరాలకు స్ఫూర్తిదాయకంగా సామాజిక న్యాయ మహాశిల్పం !

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : స్వరాజ్య మైదానంలో ఏర్పాటు చేస్తున్న సామాజిక న్యాయ మహాశిల్పం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కాంస్య విగ్రహా ఆవిష్కరణను పురస్కరించుకుని థాంక్యూ సీఎం సార్ అనే నినాదంతో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు నత్తా యోనా రాజు,ఎపి ఎంఆర్‌పిఎస్ జెఎసి రాష్ట్ర అధ్యక్షులు మేదర సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో తాడేపల్లి వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయం నుండి బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు భారీ బైక్‌లతో ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీని వైస్సార్సీపీ కేంద్ర కార్యాలయం ఇన్‌చార్జి ఎమ్మెల్సీ శాసనమండలి విప్ లేళ్ళ అప్పిరెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు ఈ ర్యాలీ స్వరాజ్య మైదానం మహాశిల్పం వరకు కొనసాగింది. అక్కడ సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసి మీ రుణం ఏప్పుడు మరివలేనిది సీఎం సార్ అని కొనియాడారు. ర్యాలీ ప్రారంభించిన లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ గత కొన్ని శతాబ్దాలుగా దళితుల పట్ల సమాజం చూపుతున్న వివక్ష, అస్పృశ్యత వంటి అంశాలను పటా పంచలు చేస్తూ రాష్ట్రంలో 81 అడుగుల వేదికపై 125 అడుగుల అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట తో దళితులు సమాజంలో ఆత్మగౌరవంతో బతికే ఒక సమ సమాజ భావజాలాన్ని పెంపొందించడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ విగ్రహ ప్రతిష్టాపనకు సంకల్పించిందని తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో వ్యవస్థలు సక్రమంగా తమ తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయంటే అందుకు కారణం ఆనాటి రాజ్యాంగమే కారణమన్నారు.అంబేద్కర్ ఆలోచనా విధానమే తమ ప్రభుత్వానికి మార్గదర్శకమన్నారు. దేశంలో అన్ని వర్గాల ప్రజలు ఆత్మగౌరవంతో జీవించేందుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అవకాశం కల్పించిందని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు అంబేద్కర్ వంటి ఒక మహా పురుషుని జీవిత గాధ తెలుసుకునేందుకు ఈ సామాజిక న్యాయ మహా శిల్పం ఒక దిక్సూచిగా నిలుస్తుందన్నారు.ఈ ర్యాలీలో బాపట్ల పార్లమెంట్ సభ్యులు నందిగం సురేష్,కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు,లీట్ క్యాప్ చైర్మన్ కాకుమాను రాజశేఖర్,నవరత్నాలు చైర్మన్ మూర్తు,తదితరులు పాల్గొన్నారు.

పేరు మార్పు

నా పేరు పెనుకొండ రామ్ జీ, తండ్రి పేరు నాగయ్య, నివాసం : డోర్ నె.41-13-26, పాలపర్తి వారి వీధి, కృష్ణలంక, విజయవాడ తెలియజేయుట ఏమనగా మా అమ్మాయి పాత పేరు పెనుకొండ అస్రిత నుండి పెనుకొండ అశ్రీకా లౌక్య (Penukonda Ashrihkca Lowkya). క్రొత్తగా మార్పు చేయడం జరిగింది. నేటి నుండి పెనుకొండ అస్రిత ని పెనుకొండ అశ్రీకా లౌక్యగా పిలవబడును.

Old Name : Penukonda Ashritha
New Name: Penukonda Ashrihkca Lowkya

శరవేగంగా నెల్లూరు రైల్వేస్టేషన్ పునరాభివృద్ధి పనులు !

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : నెల్లూరు రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి.గ్రాండ్ ట్రంక్ మార్గంలో ఉన్న నెల్లూరు రైల్వే స్టేషన్, రైలు వినియోగదారుల భవిష్యత్తు అవసరాలను తీర్చడానికి, సొగసైన ఫీచర్లతో ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించడానికి ఈ.పి.సీ విధానంలో దక్షిణ మధ్య రైల్వే ద్వారా పునరాభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి.ఈ.పి.సీ విధానంలో మెసర్స్ ఎస్.సీ.ఎల్ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్‌కు స్టేషన్ పునరాభివృద్ధి పనులు 21 నెలల స్వల్ప వ్యవధిలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. పునరాభివృద్ధిలో భాగముగా పశ్చిమం వైపు కొత్త భవనాన్ని నిర్మిస్తుండగా, తూర్పు,ఉత్తరం వైపు ఉన్న భవనాలను రైలు వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా పొడిగిస్తున్నారు. దానితో పాటు భవనాల పునరుద్ధరణ,ముఖభాగాల మెరుగుదలలు కూడా చేపట్టబడుతున్నాయి. స్టేషన్ పునరాభివృద్ధిలోని మొదటి దశలో భాగముగా సైట్ కార్యాలయాల ఏర్పాటు, కాంక్రీట్ టెస్టింగ్ ల్యాబ్, మెటీరియల్‌లను పేర్చడానికి నిల్వ షెడ్‌లు, రైల్వేకోర్టు,గవర్నమెంట్ పోలీస్ కార్యాలయాల కొరకు తాత్కాలిక షెడ్‌ల నిర్మాణం పూర్తయింది.అన్ని భవనాల్లో పునాదులు, పిల్లర్ల నిర్మాణం కూడా పూర్తయింది.తూర్పు వైపు భవనంలో గ్రౌండ్ ఫ్లోర్, 1,2వ అంతస్తు రూఫ్ స్లాబ్‌ల కాంక్రీటింగ్ పూర్తి కాగా, 2వ అంతస్తు స్లాబ్‌కు షట్టరింగ్, సెంట్రింగ్ పనులు జరుగుతున్నాయి. పడమర వైపు భవనంలో గ్రౌండ్ ఫ్లోర్, 1,2,3వ అంతస్తు ల పునాదులు రూఫ్ స్లాబ్‌ల కాంక్రీటింగ్ పూర్తి కాగా, 3వ అంతస్తుకు సెంట్రింగ్,షట్టరింగ్ పనులు పురోగతిలో ఉన్నాయి. ఉత్తరం వైపు భవనంలో, పునాదులు పిల్లర్ల పనులు పూర్తయ్యాయి, గ్రౌండ్ ఫ్లోర్ రూఫ్ స్లాబ్‌ను సెంటరింగ్,షట్టరింగ్ చేయడం చేస్తున్నారు. అన్ని ప్లాట్‌ఫారమ్‌లలో (1 నుండి 4 వరకు) 36 మీటర్ల వెడల్పు గల ఎయిర్ కాన్కోర్స్ సంబంధిత నిర్మాణ పనులు జరుగుతున్నాయి. వీటిలో ఫ్లోరింగ్ పనులు జరుగుతున్నప్పుడు ఫౌండేషన్‌లు, స్తంభాలు ,గర్డర్‌లను ప్రారంభించడం కూడా పూర్తయింది. సబ్‌వే పొడిగింపుకు సంబంధించి, ట్రాక్ కింద ఉన్న కీలకమైన భాగం పూర్తయింది. అదే సమయంలో పర్మినెంట్ కోర్టు భవనం నిర్మాణం, 6 లక్షల లీటర్ల సామర్థ్యం గల గ్రౌండ్ లెవల్ రిజర్వాయర్ నిర్మాణం మరియు 870 కిలో లీటర్ల వ్యర్థ జలాల శుద్ధి చేసే ప్లాంట్ పనులు దాదాపు చివరి దశకు చేరుకున్నాయి.ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ స్టేషన్ పునరాభివృద్ధి పనులు సకాలంలో పూర్తయ్యేలా అన్ని దశల్లో పనులు సక్రమంగా జరిగేలా చూడాలని సూచించారు.ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని భద్రతా జాగ్రత్తలు తీసుకుని పనులు చేపట్టాలని ఎగ్జిక్యూటింగ్ అధికారులను ఆదేశించారు.

ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్

SBFC రిజిస్టర్డ్ ఆఫీస్ : యూనిట్‌నం: 103, 1వ అంతస్తు, సి&బి స్క్వేర్, సంగం కాంప్లెక్స్, సిటిఎస్ నం.95ఎ, 127, అంధేరి కుర్లా రోడ్, చాకాల గ్రామం, అంధేరి(ఇ),ముంబై-400059 (టెలిఫోన్ : +91 22 67875300), ఫ్యాక్స్: +91 22 67875334 (WWW.SBFC.COM) కార్పొరేట్‌గుర్తింపుసంఖ్యయు67190ఎంహెచ్2008పిటిసి178270

బహిరంగ ప్రకటన

దిగువ పేర్కొన్న బ్రాంచ్ చిరునామా వద్ద తాకట్టు పెట్టబడిన బంగారు ఆభరణాలు ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా తేదీ: 22 జనవరి, 2024 - ఉదయం 10.30 గంటలకు కింది బ్రాంచ్ చిరునామాలో వేలం వేయబడునని ఇందుమూలంగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడమైనది. వేలం వేయబడు బంగారు ఆభరణాలు, బకాయిలు చెల్లించుటలో విఫలమైన మా యొక్క వేర్వేరు ఖాతాదారుల లోన్ ఎక్కౌంట్లకు చెందినవి. ఈ రుణగ్రహీతలకు మా నుంచి వేలం నోటీసులు సక్రమంగా జారీ చేయబడినవి. వేలానికి పెట్టిన బంగారు ఆభరణాలు... ఈ కింద పేర్కొన్న బ్రాంచి వివరాలతో పాటు వేర్వేరు ఖాతాదారుల కస్టమర్ ఐడీతో అనుసంధానమై ఉన్న అన్ని ఎక్కౌంట్లకు చెందినవి.

ఒంగోలు బ్రాంచ్ చిరునామా: ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ లిమిటెడ్, ఎఆర్ఎస్ కాంప్లెక్స్, రెండవ అంతస్తు, కమర్షియల్ బిల్డింగ్ నెం: 37-1-169, రెండవ కర్నూలు రోడ్డు, సరోజ్ మయూరి థియేటర్ పక్కన, శేలి రెసిడెన్సీ ఎదుట, ఒంగోలు, ఏపీ-523002. AP00291080,AP00355897

భీమవరం బ్రాంచ్ చిరునామా: ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ లిమిటెడ్, 22-10-18/3, 1వ అంతస్తు, తటవర్తివారి వీధి, ఐడిబిఐ బ్యాంక్ ఎదుట, పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం-534 201, ఆంధ్రప్రదేశ్. AP00169969, AP00182548, AP00188049, AP00431640, AP00532196, AP00569654

రాజమండ్రి బ్రాంచ్ చిరునామా: ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నం.6-3-1, 1వ అంతస్తు, చల్లపల్లివారి వీధి, టి-నగర్, రాజమండ్రి అర్బన్, తూర్పుగోదావరి, ఆంధ్రప్రదేశ్-533101 AP00010531,AP00212307, AP00391477, AP00503155

గుంటూరు బ్రాంచ్ చిరునామా: ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నం.6-10-27, 10/1, శ్రీనిలయం, 2వ అంతస్తు, స్వగృహ ఫుడ్స్, అరండల్ పేట, గుంటూరు. AP00195897, AP00338401, AP00351987, AP00351988, AP00352224, AP00546688

ఏలూరు బ్రాంచ్ చిరునామా: ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ లిమిటెడ్, 23బి-593/1, సావిత్రి కాంప్లెక్స్, 1వ అంతస్తు, ఈదరవారివీధి, యాక్సిస్ బ్యాంక్ పక్కన, ఆర్.ఆర్.పేట్ , ఏలూరు (ఆంధ్రప్రదేశ్) AP00539794, AP00540177

మరిన్ని వివరాల కొరకు, దయచేసి ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క సంప్రదించు నంబరు(లు) : 18001028012 నందు సంప్రదించగలరు. (వేలం వేయబడు ఖాతాల సంఖ్యలు మార్చుటకు & ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండానే వేలాన్ని వాయిదా/రద్దు చేయుటకు ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ లిమిటెడ్ కలిగియున్నది)

అంబేద్కర్ విగ్రహావిష్కరణకు తరలిరండి

- వైసీపీ పశ్చిమ ఇన్ చార్జ్ ఆసిఫ్

విశాలాంధ్ర -విజయవాడ (వన్ టౌన్) : ఈ నెల 19న విజయవాడలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ జరుగుతుందని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ షేక్. ఆసిఫ్ చెప్పారు. బుధవారం భవానిపురం లోని జిల్లా పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కార్పోరేటర్ల తో ఆయన సమావేశం అయ్యారు. విగ్రహావిష్కరణ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడతూ విజయవాడలో ఏ మూల నుంచి చూసినా రాజ్యాంగనిర్మాత అంబేద్కర్ కనిపిస్తారని చెప్పారు. సామాజిక న్యాయానికి వైఎస్సార్‌సీపీ, సీఎం వైఎస్ జగన్ పెద్దపీట వేసినట్లు తెలిపారు. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణ చరిత్రలో నిలిచిపోయే బహుమానమని పేర్కొన్నారు. భారతజాతి గురించి, మనదేశం గురించి చెప్పాలనుకున్నా మొదట చెప్పాల్సిన పేర్లలో అంబేద్కర్ పేరు ఉంటుందన్నారు. జనవరి 19 న జరిగే విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి తరలి వచ్చి విజయ వంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ల చలపతిరావు, శిరం శెట్టి పూర్ణచంద్రరావు, ఇర్ఫాన్, నరేంద్ర, చైతన్య రెడ్డి, బుల్లా విజయ్ కుమార్, నేతలు పాల్గొన్నారు.

ఏపీ ఎన్నికల ఫలితాలపై ఎఫ్-జాక్ ఎలక్షన్ కన్సల్టెన్సీ సర్వే

విశాలాంధ్ర -విజయవాడ (వన్ టౌన్) : దక్షిణ భారతదేశంలోని ప్రధాన రాజకీయ వ్యూహ సంస్థ ఎఫ్-జాక్ ఎలక్షన్ కన్సల్టెన్సీ, డిసెంబర్ 7 నుండి జనవరి 8 వరకు తమ సంస్థ డైరెక్టర్ మహ్మద్ ఇర్ఫాన్ బాషా నేతృత్వంలో నిర్వహించిన సంచలనాత్మక సర్వేలో, రాబోయే ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ రాజకీయ దృశ్యం ఎలా వుండబోతుందో వెల్లడించిందన్నారు. తెలుగుదేశం పార్టీ, జనసేన కూటమికి 88-116 సీట్లు, వైఎస్సార్‌సీపీకి 59-87 సీట్లు వచ్చే అవకాశం ఉన్నట్లు ఈ అధ్యయనం అంచనా వేసిందన్నారు. దాదాపు 62,000 మందిని కంప్యూటర్ అసిస్టెడ్ టెలిఫోన్ ఇంటర్వ్యూ పద్ధతిలో ఇంటర్వ్యూ చేయటం ద్వారా ఈ అధ్యయనం చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎగ్జిట్ పోల్ నివేదికను కూడా ఎఫ్-జాక్ ఎలక్షన్ కన్సల్టెన్సీ గతంలో విడుదల చేసిందన్నారు. ఇది కాంగ్రెస్ 64-74 సీట్లు గెలుస్తుందని అంచనా వేసింది.

ఫ్యూచర్ ఫెస్ట్ ప్రకటించిన సామ్‌సంగ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్) : సామ్‌సంగ్, నియో క్యూఎల్ఈడీ 4కె, 8కె, ఓఎల్ఈడీ, క్యూఎల్ఈడీ, క్రిస్టల్ 4కె యూహెచ్డీ టీవీలు వంటి తన ప్రీమియం, 55 అంగుళాలు, అంతకంటే ఎక్కువ పెద్ద స్క్రీన్ టెలివిజన్‌లపై వినియోగదారులకు అద్భుతమైన ఆఫర్లు, ఆకర్షణీయమైన క్యాష్‌బ్యాక్‌లను అందించడానికి 'ది ఫ్యూచర్ ఫెస్ట్'ని ప్రకటించిందనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. 'ది ఫ్యూచర్ ఫెస్ట్' అనేది ఈ గణ తంత్ర దినోత్సవం రోజున డాల్బీ అట్మాస్, న్యూరల్ ఏఐ క్వాంటం ప్రాసెసర్, ఏఐ అప్‌స్కేలింగ్‌తో సినిమాటిక్ ఆడియో విజువల్ అనుభవం యొక్క భవిష్యత్తుకు అప్‌గ్రేడ్ కావడానికి వినియోగదారులకు ఒక గొప్ప అవకాశమన్నారు.

యుకో బ్యాంకు మెయిన్ బ్రాంచ్ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ. (వన్ టౌన్) :- భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న ప్రభుత్వ రంగ సంస్థల్లో ఒకటైన యుకో బ్యాంక్ విజయవాడలోని ఏలూరు రోడ్డులోని ఆంజనేయస్వామి దేవస్థానం సమీపంలో శ్రీరమణ నిలయంలో బుధవారం ఏర్పాటు చేశారు. ఈ విశాలమైన ప్రాంగణంలో ఖాతాదారులు, వినియోగదారులకు సులభంగా ఉంటుందని, ఈ ప్రధాన శాఖలో కస్టమర్ సేవా విభాగం మరియు సరికొత్త సౌకర్యాలను అందుబాటులోకి తెచ్చామని బ్యాంకు ప్రారంభం సందర్భంగా యుకో బ్యాంక్ హైదరాబాద్ జోనల్ హెడ్, డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎస్.శ్రీకాంత్ తెలిపారు. లెనిన్ సెంటర్ నుండి తమ బ్రాంచ్ కస్టమర్ల సౌలభ్యం కోసం ఈ విశాల ప్రాంగణంలోకి తరలించడం పట్లం హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన యుకో బ్యాంక్ హైదరాబాద్ జోన్ డిప్యూటీ జోనల్ హెడ్ మోతీలాల్ మాట్లాడుతూ, కస్టమర్ల బ్యాంకింగ్ అవసరాలకనుగుణంగా పూర్తిగా అప్‌గ్రేడ్ చేసినట్లు చెప్పారు. గుంటూరు మెయిన్ బ్రాంచ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సురేష్ పరిమి, ఏపిఎస్‌సిఎస్ఎల్ మేనేజర్ నాగసుధ, రిటైల్ లోన్ హబ్ చీఫ్ మేనేజర్ మేధావి అతిథులుగా హాజరయ్యారు. అనేకమంది వినియోగదారులు, విశ్రాంత అధికారులు, అన్ని స్థానిక నగర శాఖల సిబ్బంది కొత్త ప్రాంగణంలో జరిగిన ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

చర్చి నిర్మాణానికి శ్యామ్ కిషోర్ నాయుడు సాయం

విశాలాంధ్ర-అవనిగడ్డ : చర్చి నిర్మాణానికి శ్యామ్ కిషోర్ విరాళం అందించి శ్యామ్ కిషోర్ తన దాతృత్వాన్ని చాటుకున్నారు. కోడూరు మండల పరిధిలోని హంసలదీవి గ్రామంలో గల సియోనో ప్రార్ధన మందిరం నిర్మాణం నిమిత్తం శ్రీరామ వెల్ఫేర్ సోసైటీ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో శ్యామ్ కిషోర్ నాయుడు చర్చి పాస్టర్ మోషేకి 7 వేల రూపాయల నగదును అందచేశారు. ఈ సందర్భంగా న్యాయవాది దామెర్ల నాగరాజు మాట్లాడుతూ గత 28 సంవత్సరాలుగా దివిసీమలో కుల, మత, పార్టీలకు అతీతంగా శ్యామ్ కిషోర్ నాయుడు సేవలు అందిస్తున్నారని శ్యామ్ కిషోర్ నాయుడిని అభినందించారు. ఈ కార్యక్రమంలో చిన్నం దానియేలు, పుట్టి కృష్ణుడు, సోసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కొల్లూరి పోరాటాలు ఎనలేనివి

విశాలాంధ్ర-అవనిగడ్డ : తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి, మాజీ జడ్.పి.టి.సి కొల్లూరి వెంకటేశ్వరరావు పోరాటాలు ఎనలేనివి అని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ సేవలను కొనియాడారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం కొల్లూరి వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలను మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. అభిమానులు ఏర్పాటు చేసిన కేక్‌ను కొల్లూరి కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వెంకటేశ్వరరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బుద్ధప్రసాద్ మాట్లాడుతూ పార్టీ అధికారం కోల్పోయిన నాటి నుండి నేటి వరకు కొల్లూరి చేస్తున్న పోరాటాలు ఎనలేనివి అని ఆయన సేవలను కొనియాడారు. ప్రజల సమస్యలపై అధికార పార్టీ అరాచకపాలనపై నిత్యం పోరాటాలు చేస్తూ అవనిగడ్డ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తున్న కొల్లూరి వెంకటేశ్వరరావుతో కేక్ కట్ చేసి, తినిపించి శుభాకాంక్షలు తెలిపి ఆశీసులు అందచేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గ్రామాల నుండి పట్టణాలకు ప్రయాణం

విశాలాంధ్ర-అవనిగడ్డ : హిందువులకు పెద్ద, అతి ముఖ్యమైన సంక్రాంతి పర్వదినాలను పురస్కరించుకుని గ్రామాలకు పట్టణాల నుండి వచ్చిన బంధువులు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు తెలంగాణా రాష్ట్రంలోని హైదరాబాదుకు తిరుగు ప్రయాణం అయ్యారు. భోగి, సంక్రాంతి, కనుమ పర్వదినాలను పురస్కరించుకుని 3 రోజుల పాటు గ్రామీణ ప్రాంతాల్లో పట్టణవాసులతో కలకలలాడాయి. వీటితో పాటు సాంప్రదాయ క్రీడలను నిర్వహించాల్సిన పోలీసు, రెవెన్యూ సిబ్బంది కళ్ళు మూసుకోవడంతో దివిసీమ వ్యాప్తంగా జూద క్రీడలు పెద్ద ఎత్తున నిర్వహించడంతో ఒక్క దివిసీమలోనే కొట్లాది రూపాయలు చేతులు మారగా వేలాది కోళ్ళు వీరమరణం పొందాయి. బుధవారం నుండే ప్రభుత్వ కార్యాలయాలు పనిచేయనుండటంతో ప్రభుత్వ పాఠశాలలకు మాత్రం మన రాష్ట్ర వ్యాప్తంగా 18 వ తేది గురువారం వరకు సెలవులు ప్రకటించడంతో బుధవారం పులిగడ్డ టోల్‌గేట్ వద్ద తిరుగు ప్రయాణం అయిన వాహనాలు బారులు తీరాయి.

పేదలకు అండగా ఇండియా విలేజ్ మినిస్టర్

ఐవీఎం డైరెక్టర్ డాక్టర్ వేములపల్లి సురేష్ రూ.7 లక్షల విలువ గల ఎయిర్ కూలర్స్ దైవ సేవకులకు అందజేత రూ. 50 వేలు విలువ గల నూతన దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర-చల్లపల్లి : అర్హులైన నిరుపేదలు, ప్రతిభావంతులైన విద్యార్థుల పరిస్థితులను తెలుసుకుని, అభాగ్యులందరికీ సాయం చేయడంలో ఐవీఎం ఎల్లప్పుడూ ముందుంటుందని పురిటిగడ్డకు చెందిన ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ డైరెక్టర్ డాక్టర్ వేములపల్లి సురేష్ అన్నారు. బుధవారం ఐవిఎం ఆధ్వర్యంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని 50 ప్రార్ధనా మందిరాలకు రూ. 7 లక్షల విలువ గల ఎయిర్ కూలర్స్ ను, ఆయా ప్రార్ధనా మందిరాల దైవ సేవకులకు రూ. 50 వేలు విలువ జేసే నూతన వస్త్రములను పంపిణీ చేశారు. అవనిగడ్డ నియోజకవర్గంలోని చల్లపల్లి మండలంలో 10 ప్రార్ధన మందిరాలకు, ఘంటసాల మండలం లోని 5, మోపిదేవి మండలానికి 6, అవనిగడ్డ మండలం లోని 7, నాగాయలంక మండలం లోని 5, కోడూరు మండలంలోని 6 ప్రార్ధనా మందిరాలకు, పమిడిముక్కల మండలానికి 4, బాపట్ల జిల్లా భట్టిప్రోలు, పెరవలి వంటి గ్రామాల్లోని అవసరతగల ప్రార్ధనా మందిరాలకు మొత్తంగా 50 ఎయిర్ కూలర్స్ ను దైవ సేవకులకు అందించారు. నూతన దుస్తులను దైవ సేవకులకు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ వేములపల్లి సురేష్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా ఎంతోమంది ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఆపన్న హస్తం అందిస్తూ వారి ఉన్నత చదువులకు భరోస్తా కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతినెల అనేక పేద కుటుంబాలకు నిత్యవసర సరుకులతో పాటు వృద్ధులకు పెన్షన్ అందిస్తున్నట్లు తెలిపారు. తమ సంస్థ ద్వారా అందించే పలు సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈరోజు 50 ప్రార్ధన మందిరాలకు, దైవ సేవకులకు రూ 7.50 లక్షలతో కూలర్లను నూతన వస్త్రాలను అందించినట్లు పేర్కొన్నారు. పేదలకు సహాయం చేయడంలో ఐ వీ ఎం సంస్థ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐవీఎం ప్రతినిధులు వేములపల్లి రోజా, విజయ, నియోజకవర్గంలోని దైవ సేవకులు పాల్గొన్నారు.

104 ద్వారా వైద్య సేవలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : 104 వాహనం ద్వారా వైద్య సేవలను అందిస్తున్నారు. పులిగడ్డ ఆరోగ్య ఉపకేంద్రంలో బుధవారం 104 వాహనం ద్వారా 100 మంది పైగా రోజులను పరిక్షించి ఉచితంగా బిపి, షుగర్ పరీక్షలను నిర్వహించి అవసరం అయిన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మొదలు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు వైద్య సేవలను ఎప్పటికప్పుడు అందిస్తూ నెల రోజులకు సరిపడ మందులను ఉచితంగా పంపిణీ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎన్.ఎం లు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

22న అయోధ్య రామ మందిర ప్రతిష్ఠ కార్యక్రమాలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఈ నెల 22 వ తేది సోమవారం రోజున అయోధ్య శ్రీరామ ప్రతిష్ఠ మహోత్సవాన్ని పురస్కరించుకుని పురాతన దేవాలయం అయిన లక్ష్మీనారాయణ స్వామి వారి ఆలయంలో ఉదయం 9 గంటల నుండి డిజిటల్ స్క్రీన్‌పై అయోధ్య రామ మందిర ప్రత్యక్ష ప్రచారం మరియు రామనామ భజన కార్యక్రమాలు అవనిగడ్డ భక్తమహాసయులు వీక్షించేందుకు వీలుగా ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ కార్యనిర్వాహణాధికారి మరియు అనువంశిక ధర్మకర్తలు, అర్చకులు బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీరామ ప్రతిష్ఠ మహోత్సవం అనంతరం భక్తులందరికి తీర్థప్రసాదం వినియోగం జరుగుతుందని కావున భక్తులందరూ పెద్ద ఎత్తున ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసి స్వామి వారి కృపాకటాక్షాలు పొందాలన్నారు.

అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో పట్టాగి పట్టాభి స్మారక భవన నిర్మాణం పూర్తి చేస్తాం - బుచ్చి రాంప్రసాద్.

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : రానున్నది తెలుగుదేశం జనసేన ప్రభుత్వం అని, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో పట్టాభి స్మారక భవనం నిర్మించి తీరుతామని తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్ అన్నారు. బుధవారం మచిలీపట్నం విచ్చేసి పట్టణంలోని బ్రాహ్మణ ప్రముఖులతో కలిసి యూనియన్ బ్యాంక్ ఆవరణలోని పట్టాభి క్యాంస విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు ఆంధ్ర బ్యాంక్ వ్యవస్థాపకుడు అయిన భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణానికి అవాంతరాలు కలిగిస్తున్న వైసీపీ పాలకులకు బుద్ధి చెప్పే రోజులు అతి దగ్గరలోనే ఉన్నాయని, సాక్షాత్తు ముఖ్యమంత్రి స్థలం కేటాయిస్తే స్థానిక శాసనసభ్యులు, మచిలీపట్నం నగర కార్పొరేషన్ పాలకవర్గ కార్పొరేటర్లు పట్టాభి స్మారక భవన నిర్మాణానికి అడ్డు తగులుతున్నారని, వైసీపీ కార్యాలయం మాత్రం ఆగమేఘాల మీద నిర్మిస్తున్నారని, ఈ విషయాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్తామన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి వెంకట బాబా ప్రసాద్ మాట్లాడుతూ పాలకులు, అధికారుల దృష్టికి ఈ అంశాన్ని ఎన్నిసార్లు తీసుకెళ్లిన స్పందించడం లేదని,యూనియన్ బ్యాంక్ వారు 40 కోట్ల రూపాయలు నిధులుఇచ్చి, ప్రభుత్వం ఇచ్చిన స్థలం ప్రజలకు ఉపయోగపడే విధంగా బిల్డింగ్ కడతామంటే అభివృద్ధిని అడ్డుకుంటున్న పాలకులకు బుద్ధి చెప్పే రోజులు అతి దగ్గరలోనే ఉన్నాయన్నారు, ఈ కార్యక్రమంలో పట్టాభిస్మరక భవన నిర్మాణ సాధన సమితి ప్రధాన కార్యదర్శి పివి ఫణి కుమార్, సభ్యులు పుప్పాల ప్రసాద్, మాదివాడ వెంకట నరసింహారావు, రామకృష్ణ, శివ, బత్తిన అగస్టేశ్వరరావు, వేమూరి రామకృష్ణారావు ఏఆర్కే మూర్తి, పి ఎస్ ఎస్ ఆర్ శర్మ, తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ సుధాకర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మరకాని పరబ్రహ్మం, గవర్నమెంట్ హాస్పిటల్ మాజీ డైరెక్టర్ అబ్దుల్ అజీమ్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

రా! కదలిరా! మహాసభను విజయవంతం చేయండి- తణుకు మాజీ ఎమ్మెల్యే ఆరు మిల్లు రాధాకృష్ణ

విశాలాంధ్ర-ఘంటసాల: నేడు జరిగే రా! కదలిరా! మహాసభను ప్రజలు వేలాదిగా తరలివచ్చి మహాసభను విజయవంతం చేయాలని తణుకు మాజీ ఎమ్మెల్యే ఆరుమిల్లి రాధాకృష్ణ పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన ఘంటసాలలో వేంచేసి ఉన్న శ్రీ బాల పార్వతీ సమేత జగదీశ్వర స్వామినీ మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్తో కలిసి దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి రాక్షస పాలన నుంచి ప్రజలు విముక్తులు కావాలని ప్రతి ఆంధ్రుడు కోరుకుంటున్నారని అన్నారు అలాగే ఒక్క అవకాశం ఇవ్వండంటే ప్రజలు ఇచ్చినందుకు గద్దెనెక్కి జగన్మోహన్ రెడ్డి ఆంధ్ర రాష్ట్రాన్ని అధోగతి పాలు చేయడమే కాక దశాబ్ద కాలం పాటు రాష్ట్రాన్ని వెనక్కి తీసుకెళ్లాడని ఆవేదన చెందారు. ఈ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్గా చేయగల ఏకైక నాయకుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మార్చగలడని ఆయన ను గద్దెనెక్కించకపోతే రాష్ట్రం అధోగతి పాలవుతుందని ఆయన్ను ముఖ్యమంత్రి చేసుకుంటేనే ఈ రాష్ట్రం బాగుపడుతుందని అన్నారు. టిడిపి- జనసేన కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి రేపు గుడివాడలో జరగబోయే రా! కదలిరా! మహాసభను జయప్రదం చేయాలని దానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. మహాసభలో జగన్మోహన్ రెడ్డి ప్రజలకు సంక్షేమ పాలన అంటూ మోసం చేస్తున్న మోసపూరిత వాగ్దానాలు, ఆయన చేస్తున్న దాడులు తదితర అంశాలపై క్షుణ్ణంగా మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మాట్లాడతారని ప్రతి ఒక్కరు వచ్చి అవగాహన చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు ఆయనతోపాటు జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొట్టిపాటి వెంకట రామకృష్ణ పి ఎస్ సి ఎస్ మాజీ అధ్యక్షులు బండి పరాత్పరరావు, ఉపసర్పంచ్ అయినపూడి భానుప్రకాష్, తెలుగుదేశం సీనియర్ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, కాకుమాను రంగారావు, మాజీ నీటి సంఘం అధ్యక్షులు తుమ్మల నందేశ్వరరావు మండల పార్టీ సెక్రటరీ పరిసే చలపతిరావు తదితరులు పాల్గొన్నారు...

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి ఘన నివాళి

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు : ఈనెల 19వ తేదీన విజయవాడ స్వరాజ్ మైదానంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించు సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ముందస్తుగా సామాజిక సమతా సంకల్పం కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన మండల పరిషత్ అధికారులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయములో ఈ రోజు సామాజిక సమత సంకల్పం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా డా ,, బి.ఆర్. అంబేద్కర్ గారి చిత్ర పటానికి పూలమాల వేసి అలంకరించి ఘనంగా జోహార్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ దారపు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అంబేద్కర్ లాగా సామాజిక న్యాయం పాటించాలని ,సమాజం కోసం పాటు పడితే ఇలా ఆ పేరు స్థిరస్థాయిగా మిగిలిపోతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు కొడాలి సురేష్ మరియు ప్రాదేశిక నియోజక వర్గ సభ్యులు, గ్రామ సర్పంచ్ లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మరియు విస్తరణాధికారి, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, జి.పి.డి.పి. శిక్షణా తరగతులకు హాజరైన గ్రామసచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అన్నదానం అభినందనీయం : కొడాలి నాని

విశాలాంధ్ర-గుడివాడ : శాతం నిమిత్తం అన్నదానం కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమాని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని)అన్నారు. బుధవారం స్థానిక పాత మున్సిపల్ కార్యలయం ఎదురుగా ఉన్న రామలమం వద్ద భారీ అన్నసమారధన మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నాని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత 79సం॥లుగా ధనుర్మాస మహెూత్సవ కార్యక్రమాలను నెల రోజుల పాటు వైభవంగా నిర్వహించిన్న కమిటి సభులను అభినందించారు. శాంతి నిమిత్తం అన్నదాన సుమారు 10వేల మందికి అందిచడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, ఉత్సవ కమిటీ కన్వీనర్ డొక్కు రామచంద్రరావు (రాంబాబు), దారపురెడ్డి వెంకన్న, వైసిపి నాయకులు పంచకర్ల వెంకట్, సయ్యద్ గఫార్, కందుల నాగరాజు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వికసిత భారత్ సంకల్పయాత్ర సభలు

విశాలాంధ్ర-కూచిపూడి : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సులను బుధవారం మొవ్వ మండలంలో అవురు పూడి, మంత్రి పాలెం గ్రామాలలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో మొవ్వ మండల పంచాయితీ విస్తరణ అధికారి వీర్ల సీతారామరాజు, నిడుమోలు పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ ఏ. సాయికుమార్, పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమ జిల్లా కోఆర్డినేటర్ ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రతినెలా కేంద్ర ప్రభుత్వంఅందించే ఉచిత రేషన్(బియ్యం) తో పాటు ప్రవేశపెట్టిన పలు శాఖల సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. అలాగే విశ్వకర్మ కౌన్సిల్ జే పథకాన్ని వివరిస్తూ 18 కులవృత్తులను ప్రోత్సహిస్తున్నారని, ఈ పథకం ద్వారా లబ్ధి పొందడానికి ఆన్లైన్లో ఏ విధంగా దరఖాస్తుదాఖలు చేసుకోవాలో వివరించారు. అలాగే ఆయుష్మాన్ భారత్ కార్డు అందజేస్తూ గర్భం దాల్చిన నాటి నుండి లబ్ధిదారులకు ఇచ్చే పోషణ పదార్థాలు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఏనుగు ఝాన్సీ లక్ష్మి (అవురిపూడి),పంచాయతీ కార్యదర్శులు ఎం ఎస్ ఎస్ మూర్తి, దేగల ఝాన్సీ లక్ష్మి, గ్రామ వ్యవసాయ సహాయకులు కంచర్ల శివరాం, నజీర్ అహ్మద్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పాలన అశోక్ కుమార్, ఎస్.సి. మోర్చా జిల్లా పూర్వపు ప్రధాన కార్యదర్శి మదిరి కిరణ్ బాబు, సచివాలయ సిబ్బంది పలువురు పలువురు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణ అవగాహన సదస్సు

విశాలాంధ్ర-పెదపారుపూడి: ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ ఆవిష్కరణ ఈనెల 19వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా విజయవాడలో ఆవిష్కరించనున్న సభకు మండలం నుంచి అధిక సంఖ్యలో పాల్గొనాలని పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ పెదపారుపూడి ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కైలే మాట్లాడుతూ అత్యంత ఎత్తైన అంబేద్కర్ విగ్రహం ఏపీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిర్మించి, ఆవిష్కరించనున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సేవా విభాగం రాష్ట్ర శాఖ అధ్యక్షుడు గోళ్ళ సోమేశ్వరరావు, సచివాలయాల మండల కన్వీనర్ జాజుల చిన్నారి, ఎంపీడీవో టి సీత మహాలక్ష్మి, తహసిల్దార్ వి నాగభూషణం, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి : కొడాలి భక్తపాల్

విశాలాంధ్ర-ఘంటసాల : రాష్ట్రంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని ఏపీ క్రిస్టియన్ మైనార్టీ వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొడాలి భక్తపాల్ అన్నారు. మండల కేంద్రమైన ఘంటసాల పెద్దగూడెం గ్రామస్తులు బుధవారం భక్తపాల్ కు పౌర సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అణగారిన ప్రజల అభ్యున్నతికి విశేష కృషి చేస్తున్నారని, సీఎం ఆదర్శంగా తీసుకుని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ, ఉన్నత వర్గాల పేదలతో పాటు క్రిస్టియన్ మైనార్టీల అభివృద్ధి, సంక్షేమం, సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. తనకు పదవి రావడానికి కారకులైన ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, వైసీపీ నేత కడవకొల్లు నరసింహారావు, మండల పార్టీ నేతలు వేమూరి వెంకట్రావు, తుమ్మల మురళి, వేమూరి ప్రవీణ్, తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 19వ తేదీన విజయవాడలో జరిగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కదలి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామస్తులు భక్తపాల్ ను దుశ్శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొడాలి పోతురాజు, నడకుదురు గాంధీ, కొడాలి భక్త విజయం, దిరిశం బాల కోటయ్య, నందేటి శ్రీనివాసరావు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి అంబేద్కర్ : ఎంపీడీవో అనూహ్య

విశాలాంధ్ర-ఘంటసాల: సమసమాజ స్థాపనకు అహర్నిశలు కృషి చేసిన మహెూన్నతుడు బహుముఖ ప్రజ్ఞాశాలి బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని స్థానిక ఎంపీడీవో టి అనూహ్య పేర్కొన్నారు. మండల కేంద్రమైన ఘంటసాల అంబేద్కర్ నగర్లో సామాజిక సమత సంకల్పం కార్యక్రమంలో భాగంగా బుధవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని సుందరంగా అలంకరించి తాహసిల్దార్ బి రామానాయక్తో కలిసి పూలదండలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఈనెల 19వ తేదీన విజయవాడ స్వరాజ్ మైదానంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని ప్రియతమ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆవిష్కరించు సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ముందస్తుగా సామాజిక సమతా సంకల్పం పేరుతో పలు కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానె ఈ కార్యక్రమాన్ని సిబ్బంది సమన్వయంతో నిర్వహించాలని, ముఖ్యంగా ఎస్.సీ. ఎస్టీ, బీసీ మైనారిటీ సంక్షేమ సంఘాల నాయకులు, ప్రతినిధుల తో కలిసి విజయవంతం చేయడానికి ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అనూహ్య తెలిపారు ఆమెతోపాటు ఘంటసాల పంచాయతీ సెక్రటరీ జయలక్ష్మి జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధి ప్రణాళిక శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు : స్థానిక మండల పరిషత్ కార్యాలయములో ఈ రోజు, రేపు రెండు రోజులు నిర్వహించనున్నటు వంటి గ్రామ అభివృద్ధి ప్రణాళికల శిక్షణా తరగతుల కార్యక్రమాన్ని ఈ రోజు ఉదయం మండల పరిషత్ అధ్యక్షులు కొడాలి సురేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రాదేశిక నియోజక వర్గ సభ్యులు,గ్రామ సర్పంచ్ లు, మండల పరిధిలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులు , గ్రామ సచివాలయ గ్రేడ్ కార్యదర్శులు, గ్రేడ్ కార్యదర్శులు , మరియు ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ దారపు శ్రీనివాస్ గారు మరియు విస్తరణాధి కారి శ్రీ దిలీప్ కుమార్ గారు మాట్లాడుతూ ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో నడవడానికి ఈ గ్రామ అభివృద్ధి ప్రణాళికల శిక్షణా తరగతులు బాగా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా శిక్షణా అధికారి అబ్బదాసరి ధర్మరాజు గారు పాల్గొని సిబ్బందికి కొన్ని సలహాలు,సూచనలు ఇచ్చారు.